




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 14-09-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 04 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## నైపుణ్య అభివృద్ధిపై దృష్టి సారించాలి

### నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతి లోక్‌సభ నియోజక వర్గానికి ఒక కళాశాల నియోజకవర్గానికొక ఐటీఐ

### సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి నైపుణ్యాభివృద్ధి కోసం ఒక కళాశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విశాఖపట్నంలో హై ఎండ్ స్కిల్ యూనివర్శిటీని, తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీని పెట్టబోతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో పాఠ్యాంశాల రూపకల్పన, పాఠ్య ప్రణాళిక అనేది హై ఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ, స్కిల్ యూనివర్శిటీలు రూపొందిస్తాయని వెల్లడించారు. కోడింగ్, లాంగ్వేజెస్, రోబోటిక్స్, ఐఓటీలాంటి అంశాల్లో పరిజ్ఞానాన్ని పెంచేలా నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో బోధన, శిక్షణ ఉంటుందని వివరించారు. గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో వర్క్ ఫ్రం హోం కాన్సెప్ట్‌ను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలకు, వర్క్‌ఫ్రం హోంకు మధ్య సినర్జీ ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు లభిస్తాయని తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'విశాఖపట్నంలో హై ఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ పనులను వెంటనే మొదలుపెట్టండి. నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన కోర్సుల రూపకల్పన విప్లవాత్మకంగా ఉండాలి. తరగతి గదుల నిర్మాణం వినూత్నంగా ఉండాలి. స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలతో పాటు కొత్తగా నిర్మించనున్న వైద్య కళాశాలల తరగతి గదుల నిర్మాణంలో వినూత్న పద్ధతులు పాటించాలి. ఐటీఐలను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. పాఠ్యాంశాలను అప్‌గ్రేడ్ చేయాలి.

ప్రతి ఐటీఐలోనూ నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ లాంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ఆలోచన చేయాలి. దీనివల్ల నైపుణ్యాలు మెరుగుపడతాయి. పదో తరగతిలోపు డ్రాప్ అవుట్ అయిన యువకులకు నైపుణ్యాలను పెంపొందించడం, అభివృద్ధి చేయడంపై దృష్టిపెట్టాలి. కొత్తగా వచ్చే పరిశ్రమలకు మన వద్ద నైపుణ్య అభివృద్ధి శిక్షణ పొందిన వారి డేటాను పంపించాలి. 75శాతం ఉద్యోగాలు స్థానికులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. తాగునీటి ప్లాంట్లు, మోటార్లు, సోలార్ యూనిట్లు.. ఇలా రోజువారీగా మనం చూస్తున్న చాలావరకు అంశాల్లో నిర్వహణ, మరమ్మతుల్లో వారికి నైపుణ్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది' అని తెలిపారు.

'పారిశుధ్యం కోసం వినియోగిస్తున్న పరికరాలను నిర్వహణ, మరమ్మతుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాల్సి ఉంది. నైపుణ్యంలేని మానవ వనరుల కారణంగా కొన్నిచోట్ల మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లు సరిగ్గా నడవడం లేదు. నిర్వహణ కూడా సరిగా ఉండడం లేదు. ఇలా నిత్య జీవితంతో సంబంధం ఉన్న అంశాల్లో నైపుణ్యం ఉన్న మానవ వనరులను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఆంగ్లంలో కూడా పరిజ్ఞానాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలి. కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు, ఆస్పత్రులను నిర్వహణ కోసం నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి' అని సీఎం జగన్ తెలిపారు.

**నియోజకవర్గానికొక ఐటీఐ**

'నియోజకవర్గానికి ఒక ఐటీఐ ఉండేలా చర్యలు

తరువాయి 2లో..

## వరుణ్ బజాజ్‌లో 29వ వార్షికోత్సవ, దసరా సంబరాలు



విశాఖపట్నం : భారతదేశపు నెం.1 బజాజ్ డీలర్ వరుణ్ బజాజ్ తమ 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. ఈ కార్యక్రమానికి బజాజ్ ఆటో సౌత్ సర్కిల్ హెడ్ అశ్విన్ జైకాంత్, బజాజ్ ఆటో రీజనల్ మేనేజర్ హనుమత్ ప్రసాద్ మరియు బజాజ్ ఆటో ఎ.ఎస్.ఎం.గోపా ల కృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్ మాట్లాడుతూ, వరుణ్ బజాజ్ 29వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, వరుణ్ బజాజ్ 29 సం.ల క్రితం విశాఖలో ప్రారంభించబడి, అభివృద్ధి పథంలో కొనసాగుతూ, నేటికి రెండు తెలుగు రాష్ట్రాలలో కాకుండా భారతదేశంలోనే అతిపెద్ద బజాజ్ డీలర్ గా రూపాంతరం చెందింది. నేడు విశాఖపట్నంతో పాటు హైదరాబాద్, విజయవాడ, గుడివాడ, భీమవరం, విజయనగరం మరియ శ్రీకాకుళం జిల్లాలలో వారి సేవలను అందిస్తున్నారు. లక్షలాది కస్టమర్లకు అభిమానం పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ వరుణ్ దేవ్ మాట్లాడుతూ, గత 29 సం.లుగా తమను ఆదరిస్తున్న కస్టమర్లకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ, వారి కొరకు వార్షికోత్సవ ఆఫర్లను ప్రవేశపెట్టామని తెలిపారు.

అశ్విన్ జైకాంత్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహన పరిశ్రమలో సెమీ కండక్టర్ల కొరత 150 సిసి బైక్స్ సరఫరాను ప్రభావితం చేసింది. అయినా కూడా బజాజ్ ఆటో తమ వినియోగదారుల సౌకర్యార్థం పల్సర్ 125 సిసి బైక్ లను ఆగిపోకుండా సరఫరా చేస్తూనే ఉంది.

వరుణ్ బజాజ్ సి.ఇ.ఓ. శ్రీనివాస్ మాట్లాడుతూ, పండుగ ఆఫర్లలో భాగంగా ప్రతి బజాజ్ 125 సిసి శ్రేణి కొనుగోలుపై రూ.4000 వరకు క్యాష్ బ్యాక్ ని అందిస్తున్నామని, ఇతర మోడల్ పై రూ.1750 నుండి 3000 వరకు క్యాష్ బ్యాక్ ని అందిస్తున్నామని తెలిపారు. పల్సర్ 150 మరియు 180 (వైట్ కలర్) మోడల్స్ పై రూ.5000 వరకు క్యాష్ డిస్కౌంట్ ని, అలాగే ప్రతి బజాజ్ బైక్ పై 5 సం.ల వారంటీ, పాత 2 వీలరకు ఎక్స్ ఛేంజ్ లో రూ.5000 వరకు ఎక్స్ ఛేంజ్ బోనస్ ను ఇస్తున్నామని తెలిపారు.

రోడ్ సైడ్ అసిస్టెన్స్ ఒక సంవత్సరం ఉచితంగా అందిస్తున్నామని

తరువాయి 2లో..

## సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తదుపరి సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తదుపరి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ సమీర్ శర్మ సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా ఈ నెల 30న ప్రస్తుత సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన స్థానంలో సీఎస్‌గా డాక్టర్ సమీర్ శర్మ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళికా, రిసోర్స్ మొబిలైజేషన్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా శర్మ విధులు నిర్వర్తిస్తున్నారు.

## 'స్పందన' లో 273 అర్జీలు

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా 273 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఆయా ఫిర్యాదులను పరిశీలించి నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టర్లు

తరువాయి 2లో..

### ప్రతి బీసీని చైతన్యం చేయడమే

## సీఎం జగన్ ఆశయం



### ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి

తాడేపల్లి: అట్టడుగులో ఉన్న బీసీలోని కులాలను ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బీసీల సమస్యలను, బీసీలను రాజకీయంగా వాడుకుంటూ వారికి

తరువాయి 2లో..

## బర్మా కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

- 49వార్డు బర్మా కోలనిలో జివియంసి కమిషన్ తో కలిసి పర్యటించిన నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వార్డు బర్మా కోలనిలో సుమారు 600 ఇళ్ళులు కట్టి 32సంవత్సరాలు అవటం వలన అన్ని కూడా శిథిలావస్థకు చేరాయి. ఈ ప్రాంతంలో జీవీఎంసీ కమిషనర్ సృజన,జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తో కలిసి పర్యటించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గత నాలుగు నెలలు క్రితం పెద్దలు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి విశాఖలో ఉన్న మురికివాడల ప్రాంతాల్లో పర్యటించి అప్రాంతాల్లో ఉన్న పేదప్రజలకు తాగునీరు, మురుగునీరు, కమ్యూనిటీ హాళ్లు,పార్కులు, రోడ్డులు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి సుమారుగా ఈ నగరంలో 900పైగా ఉన్న మురికివాడల్లో అందరికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని పర్యటించడం జరిగిందని ఆసందర్భంగా ఈ ప్రాంతంలో వి.విజయసాయిరెడ్డి పర్యటించినప్పుడు వీటి పరిస్థితి చూసి సెల్ఫ్ మేంటినెన్స్ అయిన సరే వీటిని ప్రభుత్వం ఒక స్కీమ్ ద్వారా ప్రతి ఇంటికి సుమారు10వేలు ఇచ్చే అవకాశం ఉందని చెప్పి ఆనిధులతో స్లాబ్ లు,స్టేర్ కేస్లు,శిధిలా వ్యవస్థలో ఉన్న ఇల్లులు రిపేర్లు చేయమని చెప్పారని అన్నారు. వాటికి అనుగుణంగా అన్నింటినీ ఎస్టిమేట్ చేసి పనులు త్వరలోనే ప్రారంబిందామన్న తరుణంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇక్కడ ఒక బిల్డింగ్ కు సంబంధించిన స్టేర్ కేస్ కూలిపోవడం జరిగింది, మిగతా బిల్డింగులు అదే పరిస్థితిలో ఉన్నాయి దానికి సంబంధించి పెద్దలు ఆదేశాలు మేరకు జీవీఎంసీ కమిషనర్ సృజన,జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ప్రభుత్వ అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందని అన్నారు. తప్పకుండా ప్రతి పేదవాడి సంక్షేమం,అన్ని మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అధికారుకు ఆదేశించడం వాటికి అనుగుణంగా ఈప్రాంతంలో అన్ని ఏరియాల్లో పర్యటించడం జరిగిందని ముక్యంగా ఈ సందర్భంగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేది విశాఖపట్నంను ఉత్తమ నగరంగా,అంతర్జాతీయ నగరంగా

తరువాయి 2లో..




# 20 నుంచి వీజెఎఫ్ - సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్

**- ఇండోర్ , ఔట్‌డోర్ స్పోర్ట్స్ నిర్వహణకు సన్నాహాలు - ఈ నెల18 లోగా టీమ్ దరఖాస్తుల గడువు**




విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం - సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ ను ఈ నెల 20 నుంచి ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు , ఎస్.దుర్గారావులు తెలిపారు . సోమవారం డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల క్రీడలకు సంబంధించిన ట్రోఫీలను పాలకవర్గం ఆవిష్కరించింది . ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సహకారంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు . 20 న పోర్టు స్టేడియం వేదికగా జర్నలిస్టుల క్రీడలు ప్రారంభమవుతాయని , పలు వేదికల మీద ఇండోర్ , ఔట్ డోర్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు . 28 న ముగింపు పోటీలు నిర్వహిస్తామన్నారు . ఈ టోర్నీకి ఛైర్మన్ గా వీజెఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు వ్యవహరించనున్నారు . జర్నలిస్టులకు సంబంధించి క్రికెట్ తో పాటు షటిల్ , చెస్ , కేరమ్స్ , అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహిస్తామన్నారు . క్రీడల్లో పాల్గొనదలిచే జర్నలిస్టులు ఈ నెల 18 లోగా తమ జట్ల వివరాలను వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ , డాబాగార్డెన్స్ కార్యాలయంలో అందజేయాలని కోరారు . ఈ టోర్నీకి కో చైర్మన్లుగా వీజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజుపట్నాయక్ , టి.నానాజీ , జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ , కోశాధికారి పి.ఎన్.మూర్తులు వ్యవహరించనున్నారు . ఈ సమావేశంలో స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఉమాశంకర్ బాబును ఘనంగా సత్కరించారు . టోర్నీ విజయవంతానికి తమ అసోసియేషన్ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఉమాశంకర్ బాబు చెప్పారు . సమావేశంలో వీజెఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు , పి టి ఐ భాస్కర్.. ఎమ్ఎస్ఆర్ ప్రసాద్ , గయాజ్ , డేవిడ్ రాజు తదితరులంతా పాల్గొన్నారు .

# ఆజాదీ కా అమృతోత్సవ్ ద్వారా త్యాగధనుల స్ఫూర్తిని పొందాలి

*- పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ*




విశాఖపట్నం : దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీఎ సత్యనారాయణ పిలుపు ఇచ్చారు. ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ఆద్వర్యంలో ప్రతీ వారం అమర వీరుల గాథలతో కూడిన కార్యక్రమాలను ప్రసారం చేస్తారు. అలాగే ప్రతీ వారం క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలను బహుమతులు అందచేస్తారు. ఈ రెండు కార్యక్రమాలను విశాఖ స్టీల్ ప్లాంట్ సౌజన్యంతో ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలను సోమవారం ఆకాశవాణి కేంద్రంలో ప్రారంభించిన ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలను దేశమంతా ఏడాది పాటు చేసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా ఆకాశవాణి విశాఖ ప్రాంతీయ వార్తా విభాగం రెండు కార్యక్రమాలను చేపట్టడం ముదావహమని కొనియాడారు. యాభై వారాల పాటు ధారావాహికలుగా అమరుల గురించి, వారి సేవల గురించి ఈ తరానికి తెలియచేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చి అండగా నిలిచిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్పోరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ ఆర్ పీ శర్మ మాట్లాడుతూ దేశాన్ని ఆత్మ నిర్భర భారత్ దిశగా కేంద్రం నడిపిస్తోందని అన్నారు. దేశం ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తోంది అంటే నాడు ఎందరో చేసిన త్యాగాల ఫలితమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకాశవాణి స్టేషన్ విభాగాధిపతి సుబ్బారావు మాట్లాడుతూ, ఆకాశావాణి ప్రాంతీయ వార్తా విభాగం తలపెట్టిన ఈ వినూత్న కార్యకమాలు ప్రజలకు చేరువ అవుతాయని, ఆకట్టుకుంటాయని చెప్పారు. విశాఖ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి వి శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ, ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గురువారం క్విజ్ పోటీలు నిర్వహించి మరుసటి రోజు విజేతల వివరాలను ప్రకటిస్తామని, వారికి బహుమతులు అందచేస్తామని అన్నారు. అలాగే ప్రతీ ఆదివారం దేశం కోసం త్యాగాలు చేసిన వారి విజయగాథలను న్యూస్ బులెటిన్ లో ప్రత్యేక కథనాలుగా ప్రసారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ప్రొగ్రాం హెడ్ బి వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్ రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం కార్యాలయాన్ని సందర్శించారు.

## మహాపాదయాత్రకు అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగిరెడ్డి కి కృతజ్ఞతలు



గాజువాక : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆదివారం తలపెట్టిన మహా పాదయాత్ర దిగ్విజయం అయినందుకు పూర్తి సహాయ సహకారం అందించి ముందుండి నడిపించిన గాజు వాక ఎమ్మెల్యే నాగిరెడ్డి కి ప్లాంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన నివాసం నకు వెళ్ళి పుష్పగుచానిచ్చి ధన్యవాదములు తెలిపారు. 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, ఉక్కు నిర్వసితులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్,దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, ప్రగడ శ్రీను, పలిశెట్టి శ్రీను, బోండా గోవిందరాజులు,గాలి ఆనంద్, ఎస్ ఈశ్వర్రావు, దాసరి అప్పుడు, తదితరులు పాల్గొన్నారు.



**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉపయోగించిన పుష్పాలతో తయారు చేసిన ఆగరబత్తుల ఉత్పత్తులను సోమవారం తిరుపతి లో ప్రారంభించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి**

## ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కు అభినందనలు తెలిపిన ఏపీ మా సభ్యులు



మద్దిలపాలెం : గల్లీ రౌడీ చిత్రనిర్మాత, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (ఏపీ మా ) సభ్యలు సోమవారం ఉదయం కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఈనెల 17న విడుదల కానున్న గల్లీ రౌడీ చిత్రం మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విశాఖ రాజధాని కాబోతున్న నేపథ్యంలో సినీ పరిశ్రమ విశాఖకు తీసుకురావడానికి ఎంవీవీ సత్యనారాయణ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో ఎంవీవీ సత్యనారాయణ నిర్మించే చిత్రాలకు విశాఖ కళాకారులకు కూడా అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంవీవీ ని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ మేయర్, వైసీపీ నాయకులు దాడి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏఎం ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు ఎం. కృష్ణకిషోర్, వై. అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ రవితేజ, జాయింట్ సెక్రటరీ వర్రే నాంచారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. రమేష్ యాదవ్, ఎం. శివజ్యోతి, పి.వెంకటరెడ్డి, ట్రెజరర్ బి.వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# నైపుణ్య అభివృద్ధిపై దృష్టి సారించాలి

తీసుకోవాలి. నియోజకవర్గ స్థాయిలో తప్పనిసరిగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక పారిశ్రామిక శిక్షణా సంస్థ ఏర్పాటవుతుంది. ప్రైవేటు ఐటీఐల్లో కనీస సదుపాయాలపైన కూడా దృష్టిపెట్టాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల ప్రమాణాలపై సర్టిఫికేషన్ చేయించాలి. ప్రతి కళాశాల, ఐటీఐ కూడా నిర్దేశిత ప్రమాణాలను సాధించేలా అడుగు ముందుకేయాలి. ప్రభుత్వ ఐటీఐల్లో అవసరమైన టీచింగ్ స్టాఫ్‌ను పెట్టాలి. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో టీచింగ్ సిబ్బందిపై పరిశీలన చేయాలి.

ప్రతినెలా మూడురోజులపాటు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యేలా వారికి కేటాయించాలని ఇది వరకే ఆదేశాలు జారీ చేశాం. ఐటీఐలు, నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలి. శిక్షణ పొందిన వారికి అప్రెంటిస్‌షిప్ వచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. నిపుణులతో బోధన చేయించేటప్పుడు డిజిటల్ పద్ధతిలో పొందుపర్చాలి. మరింత మందికి శిక్షణ ఇచ్చేందుకు ఆ వీడియోలను వినియోగించుకోవచ్చు' అని సీఎం జగన్ సమావేశంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ సమావేశానికి ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్, పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ లావణ్య, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూధన్‌రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ బంగార్రాజు తదితరులు హాజరయ్యారు.

# వరుణ్ బజాజ్‌లో 29వ వార్షికోత్సవ, దసరా సంబరాలు

తెలిపారు.

అంతేకాక అతితక్కువ డౌన్ పేమెంట్ పథకంలో భాగంగా ప్లాటిన ఇ.ఎస్.ని రూ.12,999 లకే, సిటీ 110 ఎక్స్ రూ.12,999 లకే, పల్సర్ 150 ని రూ.24,999లకే, పల్సర్ 220ని రూ.29,999 లకే, పల్సర్ 125 డి ని రూ.17,999 లకే, పల్సర్ ఎన్ఎస్ 125ని రూ.20,999 లకే, పల్సర్ 125 సెట్ సీట్ ని రూ.19,999 లకే అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ డౌన్ పేమెంట్, అతి తక్కువ వడ్డీ రేటు, స్పాట్ ఎక్స్ ఛేంజ్, స్పాట్ ఫైనాన్స్, స్పాట్ అప్రూవల్ సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# బర్మా కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

తీర్చిదిద్దాలని అడుగులు వేస్తుందని శానిటేషన్ విషయంలో జీవీఎంసీ అధికారులు మైక్రో లెవెల్లో దృష్టి పెట్టి పనులు చేయడం జరుగుతుందని కాని కొన్ని ప్రాంతాల్లో ప్రజలు చెత్తను ఇంటి వెనకాల డ్రైనేజీలో పడేయడం దానివల్ల కొంతమంది డేగ్యు,మలేరియా ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడం జరుగుతుందని అన్నారు,దానికి నివారణ చెత్తను డ్రైనేజీలో పడేయకుండా జీవీఎంసీ వారికి అందజేస్తే వ్యాధులను వ్యాప్తి తంగుతుందని కాబట్టి స్వీయ పరిశుభ్రత పాటించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఏదయితే ఈకోలనిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు తీర్చడంతో పాటు ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాలుని వార్డు సచివాలయంకు ఇవ్వడం జరిగింది ఇప్పుడే జీవీఎంసీ కమిషనర్ చెప్పడం జరిగింది ఆవార్డు సచివాలయం పక్కనే ఉన్న స్థలలో కొత్తగా సచివాలయం నిర్మించి కమ్యూనిటీ హాల్ ను ఆ ప్రాంత ప్రజలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. పక్కనే ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించారు ఆ స్థలంలో ప్రవేట్ వ్యకులను కాలిచేయించి ఆ స్థలం ఓపెన్ ప్లేస్ లో ఉంటే పార్కు లేందంటే ప్రభుత్వ స్థలం అయితే పెద్దలు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విశాఖ ఉత్తర నియోజకవర్గానికి సుమారు 7కోట్ల రూపాయలు ఎంపీ లాండ్స్ నుండి కేటాయించి పేద ప్రజలందరికి ఉపయోగపడే విదంగా ఒకేసారి 3 లేక 4 ఫంక్షన్ లు చేసుకునే విదంగా ఒక కన్వెన్షన్ సెంటర్ ని నిర్మిస్తామని చెప్పారని అన్నారు.

ప్రభుత్వ స్థలం అయ్యి డిస్టుబ్యూట్ లో లేకపోతే వి. విజయసాయిరెడ్డితో మాట్లాడి నివేదిక సమర్పించి దాట్లో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు,49వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన' లో 273 అర్జీలు

ఎం.వేణుగోపాల రెడ్డి, పి. అరుణ్ బాబు, కల్పనా కుమారి, ఎ .సి .పి. శ్రీనివాసరావు, డి. ఆర్. ఓ శ్రీనివాసమూర్తి, తదితర అధికారులు వినతులను స్వీకరించారు. పాడేరు, అరకు శాసన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు తమర్భ నర్సింగరావు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ప్రభుత్వ పథకాలు పొందుటకు ధరఖాస్తు చేసుకొనే ప్రభుత్వ వెబ్ సైట్ లో (నవశకం, చేయూత, చైల్డ్ ఇన్ఫో మొదలైన) వాల్మీకి ఉపతెగ కనిపించడం పోవడంతో తలెత్తిన సమస్య ను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి బీసీని చైతన్యం చేయడమే సీఎం జగన్ ఆశయం

సమాజంలో కనీస గుర్తింపు లేకుండా చేసిన వైనాన్ని సీఎం జగన్ తన పాదయాత్రలో చూశారని చెప్పారు. అందుకే అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బీసీల అభ్యున్నతి కోసం కసరత్తు మొదలుపెట్టారని పేర్కొన్నారు. ఈక్రమంలోనే బీసీలలో చాలామందికి తెలియని కులాలను కూడా వెతికి ఆ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేశారని వివరించారు. ఆ కార్పొరేషన్లతో ప్రతి బీసీ కులాన్ని చైతన్యవంతంగా మార్చడం సీఎం ఆశయమని వెల్లడించారు. తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పద్మశాలి కార్పొరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి కళాత్మకమైన చేతి వృత్తి చేనేత అని, ప్రపంచంలోనే చేనేత వస్త్రాలకు గొప్ప ఆదరణ ఉందని చెప్పారు. సాంప్రదాయ రాజకీయాలలో రాటుతేలిపోయి.. రాత్రి మాట్లాడిన మాట ఉదయం మర్చిపోయే రాజకీయాలు చేయడం సీఎం జగన్‌కు రావు అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని చెప్పారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న ఆఖరి వ్యక్తికి అందేలా చూడటం మన లక్ష్యమని సజ్జల స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. ఏలూరు బీసీ డిక్లరేషన్ సభలో సీఎం జగన్ బీసీలను భారతీయ సంస్కృతిగా అభివర్ణించారని గుర్తుచేశారు. బీసీల భారతీయ సంస్కృతి కళలతో పాటు, బీసీలను సమాజానికి వెన్నెముకలా మార్చాలని సీఎం ఆశయమని తెలిపారు. నేతన్న నేస్తం ద్వారా కరోనా కష్టకాలంలో చేనేత కుటుంబాలకు సీఎం జగన్ భరోసా కల్పించారని చెప్పారు. సమావేశంలో ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, పోతుల సునీత, ఆప్కో చైర్మన్ మోహన్ రావు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, నవరత్నాలు అమలు కమిటీ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించండి

**- రాష్ట్ర కాంగ్రెస్ ఈపీడీసీఎల్ కార్యాలయం ముందు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన .**



విశాఖ సిటీ : రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలిపారు .రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపుమేరకు గురుద్వారా దగ్గర ఉన్నటువంటి ఈపీడీసీఎల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .నగర కాంగ్రెస్ నాయకుడు గొంప గోవిందరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథిగా .రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణ రావు పాల్గొని త్వరలోనే రాష్ట్రమంతా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఎన్నికలలో కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ఈ విధంగా విద్యుత్ చార్జీలు పెంచడం వలన పేద ప్రజలు అల్లాడిపోతున్నారు అని దయచేసి ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని గ్రహించాలని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకుడు నగర కాంగ్రెస్ నాయకుడు గొంప గోవింద రాజు మాట్లాడుతూ త్వరలోనే గవర్నర్ ను కలుస్తామని తెలిపారు .విశాఖ పార్లమెంట్ కోవిద్ కన్వీనర్ గుత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల్లో కూడా చైతన్యం రావాలని పోరాటపటిమ అలవర్చుకోవాలని తెలిపారు .విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు భోగి రమణ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు వల్ల చిన్న వ్యాపారస్తులు రైతులు చాలా బాధ పడుతున్నారని కష్టాలు గురవుతున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ నాయకులు డి వి ఎస్ ప్రసాద్ రెడ్డి ..కాకినాడ చిన్న బాబు నగర్ కాంగ్రెస్ ప్రతినిధికోడి బోయిన పరదేశీమహిళా కాంగ్రెస్ నేతలు శ్రీదేవి కుమారి స్వప్న శోభన అన్నపూర్ణ పాల్గొన్నారు.

## వాగులు గెడ్డలలో ఇసుక వినియోగం పై

# త్వరలో కార్యాచరణ ప్రాజెక్టు అధికారి...



పాడేరు : ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఇసుక పాలసీ ఏజెన్సీ ప్రాంతంలో అమలుపై సమీకృత గిరిజ నాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాల కృష్ణ రోణంకి సుదీర్ఘముగా చర్చించారు. పాడేరు డివిజన్ లో ఇసుక స్టాక్ యార్డులు లేనందున ఆయా మండలముల పరిధిలోని వాగులు, గెడ్డల నుండి సేకరించిన ఇసుకను స్థానికంగానే వినియోగించుకోవడానికి అవసరమగు అనుమతులు నిమిత్తం జిల్లా కలెక్టర్ వారికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ వి.అభిషేక్ మరియు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్. కుమార్ కు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూచించారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, మైదాన ప్రాంతాల నుండి ఇసుక రవాణా నిమిత్తం వేలాది రూపాయలు ఖర్చు అగుచున్నం దున గిరిజనులకు ఆర్థిక ఇబ్బందులను తొల గించడం తో పాటు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు నిర్వహిస్తున్న గిరి జనులకు ఉపాధి కల్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు ప్రాజెక్టు అధికారి తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఇసుక లభ్యత మరియు వినియోగముపై కార్యాచరణ ప్రణాళిక నిమిత్తం త్వరలోనే సంబంధిత శాఖలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నామ మాత్రపు ధరతో గిరిజనులకు ఇసుక సరఫరా చేయడంతో పాటు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ, ఆయా మండలాల తహశీల్దార్లు ఇసుక లభ్యతను గుర్తించి నివేది కలు అంద చేయాలన్నారు. ధరల నియంత్రణకు కృషిచేయాలని అన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్. కుమార్ మాట్లా డుతూ ఇసుక సేకరణ నిమిత్తం ప్రతీ గెడ్డ/ వాగుకు సర్వే నెంబర్ ఆధారంగా గుర్తింపు సంఖ్య కేటాయింపు జరుగుతుందనితరువాత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక సరఫరా జరుగుతుందని చెప్పారు.

### కోవిడ్ వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్

గొలుగొండ : డివిజన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామ సచివాలయాల్లో 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల వయసు మధ్య గల వారికి కోవిడ్ వ్యాక్సిన్ వేసేందుకు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు అన్నారు. మండలంలోని జోగంపేట సబ్ సెంటర్లో వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వ్యాక్సిన్ వేసుకోవాలని సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వ్యాక్సిన్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పిహెచ్సి వైద్యాధికారి శ్యామ్ కుమార్, గొలుగొండ డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, ఎంపిడిఓ డేవిడ్‌రాజు, గ్రామ సర్పంచ్ జువ్వల నూకరత్నం పాల్గొన్నారు.

# అవంతీ కళాశాలలో ఎచీవర్స్ డే




భీమునిపట్నం : తగరపువలసలో ఉన్న అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో అవంతి గ్రూప్ కళాశాల విద్యార్థులు ఎచీవర్స్ డే వేడుకలు. సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిద కంపెనీలలో ఉద్యోగం సంపాదించిన సుమారు 550 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కళాశాల చైర్మన్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ కళాశాలలో చదివిన ప్రతీ విద్యార్థి ఏదైనా మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగం తో వెళ్ళడం మాధ్యేయమని దాని కొరకు ఇంజినీరింగ్ రెండవ సంత్సరం నుండి శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. తమ విద్యా సంస్థల నుండి 550 మంది కార్పొరేట్ సంస్థల లో ఉద్యోగం సంపాదించడం గర్వంగా ఉందని మరియు ఉద్యోగ సాధన అనేది జీవితం తొలి మెట్టు మాత్రమే నని మీరంతా జీవితం లో ఉన్నత శిఖరాలను చేరాలని ఇలాంటి ప్రతికూల సమయంలో కూడా ఎవరికీ సాధ్యపడనట్టుగా 57 కంపెనీలలో 550 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. విశాఖ జోనల్ డెవలప్మెంట్ కమీషనర్ ఎ.రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తి గత నై పుణ్యాలు అవసరమని వాటితో వారు అనుకున్న ఉద్యోగం సాధించగలరని తెలిపారు.

ఐటి ఉద్యోగాల తో పాటు గా సివిల్ సర్వీసేస్ కు వారి గమ్యంలో ఉండాలని తెలియజేశారు. పల్సస్ సిఈఓ డాక్టర్ జీ. శ్రీనుబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని అనుకున్న ఫలితాలు సాధించవచ్చునని , నేటి ప్రపంచంలో ఉద్యోగాలకు కొదవ లేదని కానీ వాటిని సాధించడానికి గల నైపుణ్యాన్ని సంపాదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ నందీష్ బాబు,జనరల్ సెక్రటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ మరియు కళాశాలల ప్రిన్సపాల్స్ ఎస్వీఎన్ గణేష్, మోహనరావు, గోవిందరావు, డైరెక్టర్ చంద్రశేఖర్ ప్లేస్ మెంట్ అధికారి టి శ్రీనివాసరావు మరియు వివిధ భాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీలో డిఆర్‌డిఓ భాగస్వామ్యం

**-ఏయూ అధికారులతో సమావేశమైన డిఎఫ్ఆర్ఎల్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కుమార్**

**-త్వరలో అవగాహన ఒప్పందం చేసుకోనున్న ఏయూ, డిఆర్‌డిఓ**



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమైన డిఎఫ్ఆర్ఎల్ శాస్త్రవేత్త డాక్టర్ కుమార్

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీతో భారత రక్షణ రంగ సంస్థ డిఆర్‌డిఓ భాగస్వామ్యం కానుంది. దీనిలో భాగంగా మైసూరులోని డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబ్ (డిఎఫ్ఆర్ఎల్) అసోసియేట్ డైరెక్టర డాక్టర్ ఆర్.కుమార్ సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి వర్సిటీలో నెలకొల్పుతున్న ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ వివరాలను డిఆర్‌డిఓ అధికారులకు వివరించారు. ఆర్గానిక్ ఫుడ్ టెస్టింగ్‌ను తొలిసారిగా ఏయూ చేపట్టబోతోందని వారికి వివరించారు. ఫుడ్ టెస్టింగ్, అనాలసిస్, రీసెర్చ్ జరిపే విధంగా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. రూసా నిధులతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు రూపకల్పన చేసామన్నారు.

వర్సిటీలో ఏర్పాటవుతున్న ఫార్మ టెస్టింగ్, జెనిటిక్ టెస్టింగ్ ల్యాబ్‌ల ప్రగతిని వివరించారు.డిఆర్‌డిఓ భాగస్వామ్యంతో దేశానికి ఉపయుక్తంగా పరిశోధనలు జరపడం సాధ్యపడుతుందన్నారు. డిఎఫ్ఆర్ఎల్ మైసూరు అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కుమార్ ఫుట్ టెస్టింగ్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు అవసరమైన మౌళిక వసతులు, సాంకేతికత వంటి వివరాలను తెలియజేశారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంతో సంయుక్త పరిశోధనలు చేయడానికి, ఫుడ్ టెక్నాలజీ సామాన్యులకు అందుబాటులో ఉంచే దిశగా పరిశోధనలు ప్రోత్సహించడానికి త్వరలో ఈ దిశగా అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకోవాలని ప్రాధమికంగా నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, అడకమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

## - సీపీఐ డిమాండ్




మధురవాడ : ట్రూ అప్ సాకుతో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చెయ్యాలని సోమవారం సీపిఐ నాయకులు మధురవాడ ప్రధాన మార్కెట్, బస్టాప్ ల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 27నెలలలో నాలుగు విడతల్లో రూ9069కోట్టు చార్జిలు పెంచి ప్రజాపై భారం మోపారని మండి పడ్డారు. అప్పుల సర్దుబాటు కోసం ప్రజలపై చార్జీల పేరుతో భారాన్ని మోపటం సరి కాదని వెంటనే దానిని ఉపసంహరిచుకోవాలని డిమాండ్ చేశారు.

పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా మధురవాడ లో సీపీఐ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యురాలు ఎం ఏ భేగం, నగర సమితి సభ్యులు వాండ్రాశి సత్య నారా యణ, నగర సమితి సభ్యులు కొల్లి మెగా రావు, కేశవయ్య, బంగారయ్య, ఫాతిమా, షకీలా తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్‌కు సత్కారం


మల్లేస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కొయ్యూరు : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖజిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన టి.మల్లేష్(వార్డెన్)ను అల్లూరి యువ గిరిజన సేవ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. మల్లేష్ మరెన్ని ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. గ్రామంలో అనారోగ్యంతో ఉన్నవారికి అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి.నూకరాజు, పి.సన్యాసిరావు, పి.రామరాజు, పి.చిట్టియ్య, పి.దాశరథి, పి.లక్ష్మణరావు, పి.మల్లయ్య, ఎన్.చెల్లయ్య, కె.సన్నీ, ఎస్.శివకుమార్, టి.చందు, కె.పాలయ్య, కె.ప్రభుకుమార్, పెద్దలు పి.గాంధీ(గోపవరం), కె.పెద్దబ్బాయి, పి.దార బాబు పాల్గొన్నారు.

# ఆర్ఐఎన్ఎల్ ఛైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ గా అతుల్ భట్ బాధ్యతలు స్వీకరణ



గాజువాక : ఆర్ ఐ ఎన్ ఎల్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కొత్త సీఎండీ గా అతుల్ భట్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. భట్ ఇంతకు ముందు మెకాన్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఐ ఎన్ ఎల్ సమిష్టిని అతుల్ భట్ అభినందిం చారు. ఆర్ ఐ ఎన్ ఎల్ - విశాఖ సమిష్టి వారి ప్రశంసనీయమైన పని జట్టు స్ఫూర్తికి ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. భట్ ఐఐటీ ఢిల్లీ (1986) నుండి కెమికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడయ్యాడు. కలకత్తా ఐఐఎమ్ (1989) నుండి మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పొందాడు. అతుల్ భట్ 01.10.2016 నుండి మెకాన్ లిమిటెడ్ సీఎండీ గా ఉన్నారు.

మేకన్ లో చేరడానికి ముందు అతను ఎన్ఎండీసీ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (బిజినెస్ డెవలప్‌మెంట్ మరియు కార్పొరేట్ ప్లానింగ్) కంపెనీ కోసం స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ ప్లాన్ 2025 రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. కంపెనీ యొక్క అన్ని విలీనాలు, సముపార్జన కార్యకలాపాలకు బాధ్యత వహించారు. ఆర్.భట్ టాటా స్టీల్‌లో చాలా సంవత్సరాలు పనిచేశాడు, అక్కడ అతను 1986 లో గ్రాడ్యుయేట్ ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించాడు. ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్లు ఘన స్వాగతం భాకాంక్షలు తెలిపారు.

## పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అలియా

## - అభినందనలు తెలియజేసిన వైకాపా శ్రేణులు



గాజువాక : రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ సంస్థ డైరెక్టర్ గా గాజువాక నియోజక వర్గం నకు చెందిన అలియా నియమితులైయ్యారు. ఆమె నియామకం పట్ల వైకాపా శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ,శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ మేరకు విశాఖ జిల్లా వైస్సార్సీపీ మహిళ నేత గంగులూరి రోజారాణి ఆధ్వర్యంలో గాజువాకలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పచ్చదనం, సుందరరీకరణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన అలియా ను శాలువకప్పి పుష్పగుచ్చాలు అందజేసి, ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్,రాష్ట్ర వైస్సార్సీపీ మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్, షఫీ, దుబాయ్ బాషా,ఎస్ కే.ఆశ, కోరుకొండ పద్మ, ఉమాదేవి, షకిల,భాను, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో నిండిపోయిన కాలువ



మాకవరపాలెం : మాకవర పాలెం మండలం తామరం పంచాయతీలోని పలు ప్రాంతాల్లో మురుగు సమస్య తలెత్తింది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. నర్సీపట్నం నుంచి తాళ్లపాలెం వెళ్లే మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఇరువైపులా ఉన్న కాలువల్లో చెత్త పేరుకుపోయింది. సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించి ఐదు నెలల క్రితమే కొత్త డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినా నీరుపారని పరిస్థితి నెలకొంది. దీంతో ఓ వైపు దుర్వాసన, మరో వైపు దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ సమస్య మరింత జఠిలమైంది. అధికారులు వెంటనే స్పందించి మురుగుపారే మార్గాన్ని చూపాలని అక్కడి వారంతా కోరుతున్నారు.

**పేరుకుపోయిన చెత్త కుప్పలు**

మాకవరపాలెం : మాకవర పాలెం రామాలయం వీధిలో గత వారం రోజులుగా చెత్త కుప్పలు రోడ్డుమీద ఉండడం తో వర్షాలకు తడిసి తీవ్ర దుర్వా సన చెందడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



## శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న గల్లీ రౌడీ చిత్ర యూనిట్







సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గల్లీ రౌడీ చిత్ర యూనిట్ సోమవారందర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి అధికారులు వీరికి స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ సినిమా హిట్ చేయాలని మొక్కుకున్నామని హీరో సందీప్ కిషన్, రచయిత కోన వెంకట్ గల్లీ రౌడీ చిత్రాన్ని నిర్మిం చిన విశాఖ ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ తెలిపారు.

ఈ సినిమా 17న విడుదల అవుతుం దని తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## సమాజ శ్రేయస్సుకే విజ్ఞానం

మనం 21వ శతాబ్ది ముంగిట ఉన్నాం. ఇంతకాలం మనం సాధించిందేమిటి, సాధించవలసిందేమిటనేది సమీక్షించు కోవాలి. అనేక అయోమయాలు, అనిశ్చితుల మధ్య భవిష్యత్తు ఎలా ఉంటుందనే ఊహల మధ్య మనం కొత్త శతాబ్దిలోకి అడుగుపెడుతున్నాం. మన ముందున్న అవకాశాలేమిటనేది పరిశీలిద్దాం. కొత్త శతాబ్దాన్ని మన ఆకాంక్షలు తీర్చేదిగా మలచుకుందాం. అనేక సంక్షోభాల మధ్య మనకు ఆశలు కనిపిస్తున్నాయి. ఒక ఉజ్వల భవిష్యత్తులోకి మనం అడుగుపెట్టవలసి ఉన్నది. మన వెనుక ఎంత అనిశ్చిత చరిత్ర ఉన్నప్పటికీ మనం కలవరపడవలసిందేమీ లేదు. ప్రస్తుత శతాబ్దంలో ఆశ్చర్యకరమైన రీతిలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

విద్య మానవుడి ప్రాథమిక హక్కు. అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడే ఈ హక్కు అర్థవంతమవుతుంది. సార్వత్రిక ప్రాథమిక విద్య, వయోజన విద్య అనే లక్ష్యాలు ఎంతో కాలంగా ఉన్నాయి. దేశాభివృద్ధి సాధించాలంటే ఈ లక్ష్యాలు నెరవేరాలి. వాస్తవానికి ఎంతో అభివృద్ధి చెందిన వారమని భావించే వారికన్నా పల్లెటూరి వారు తమ మూలాలతో ఎక్కువ అనుబంధం కలిగి ఉంటారు. వారు సంప్రదాయంలో ఒక భాగంగా ఉంటారు. మతం, సంస్కృతి అనేది కొందరి కుట్రలలో సాధనంగా మారినప్పుడు అవి విభజించేవిగా కనిపిస్తాయి. కానీ, సంస్కృతీ మతం అనేవి మనిషికి ఉపశమన కారకాలు. మనలను సామాజిక వాస్తవికతకు దగ్గరగా చేరుస్తాయి. రాజకీయాలు శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, సామాజిక, ఆర్థిక, పునర్నిర్మాణం, అతివేగంగా సాగుతున్నాయి. నిన్నటి ప్రశ్నలు నేడు సత్యాలుగా కనిపిస్తున్నాయి. నేటి సత్యాలు రేపటి ప్రశ్నలుగా మారవ చ్చు. మనం ఎదుర్కొంటున్న అయోమయం మరింత లోతైనది. అయినా ఆ అయోమయాలు మన ల్ని ముంచెత్తకుండా జాగ్రత్తపడాలి. అదే మనం ఎదుర్కొంటున్న మౌలిక సవాలు. అనేక అనిశ్చితుల మధ్య మనం, శాశ్వత విలువల కోసం అన్వేషించాలి. భవిష్యత్తులో ప్రయాణించడానికి ఒక కొత్త వంతెన నిర్మించేందుకు అవసరమయ్యే భావాలను, పోకడలను, వ్యవస్థలను మనం ఎంచుకోగలగాలి. ప్రతి ఒక్క టి సాపేక్షమైనదనేది అంగీకరించినప్పటికీ మన అనుభవాలు, విజ్ఞానాలను ప్రాతిపదికగా చేసుకోవలసిందే.

మనం గతంలోకి తొంగి చూస్తే మానవాళి ఎంతో ప్రగతి సాధించిందనేది అర్థమవుతుంది. అయితే మన భవిష్యత్తు భద్రంగా, నాణ్యమైనదిగా ఉండాలంటే మనం ఆ దిశగా ఆరంభంలోనే ఉన్నాము. వెయ్యేండ్లకు పైగా మన పూర్వీకులు మన జీవనాన్ని సులభతరం చేయడానికి ఎంతో కృషిచేశారు. భవిష్యత్ తరాల కోసం ఎంతో ఆలోచించారు. సంచారాలు నిలిపివేసి, స్థిరజీవనం మొదలు పెట్టారు. వ్యవసాయాన్ని ప్రారంభించారు. నాగలి తయారుచేసి, కొత్త భవిష్యత్తును ఇచ్చారు. ఒక్కొక్క కచ్చు పేర్చుకుంటూ మనకు నివాసాలు కల్పించారు. ఆ క్రమంలోనే మనం భూ మాత దగ్గర మొదలై ఆకాశహర్మ్యాలను నిర్మించుకున్నాం. మనం చక్రాన్ని కనిపెట్టాం. దానిపై కొత్త ప్రపంచంలోకి ప్రయాణించాం. రాయడం నేర్చుకున్నాం. విశ్వంలోకి తొంగిచూశాం. రాతను కనిపెట్టడానికి ముందే ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకున్నాం. శాస్త్ర, సాంకేతికరంగంలో విజయాలు సామాజిక ప్రగతికి దారితీశాయి. ఈ క్రమంలో విధ్వంసం చేసే శక్తిని కూడా మానవుడు సమకూర్చుకున్నాడు. దీనితో సామాజిక లక్ష్యం నుంచి మానవుడు దూరంగా జరిగాడు. అయినప్పటికీ విజ్ఞానం, వికాసానికి దారితీసింది. జీవన నాణ్యత పెరిగింది. శాస్త్ర, సాంకేతికత ప్రపంచాన్ని దగ్గరగా కుదింపజేసింది. మనం కోరుకుంటే ప్రపంచమంతా ఒక కుటుంబంగా మారిపోగలదు.

వ్యక్తి సమాజం నుంచి ఎంత దూరంగా జరిగితే శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అంతగా పక్కదారి పట్టిపోతుంది. సమాజ శ్రేయస్సు కేంద్రంగా విజ్ఞానశాస్త్రం ఉండలేదు. విజ్ఞాన శాస్త్రం తన స్వార్థం కోసమే అని మనిషి భావిస్తే ఇక సమాజం అనేది లెక్కలోకి రాదు. అది దురదృష్టకరమైన పరిస్థితి. అపరిమిత శక్తి గల విజ్ఞానశాస్త్రాన్ని సమాజ శ్రేయస్సు కోసం మనం వినియోగించుకోలేకపోతే క్షమార్హం కాదు.

విజ్ఞానం సమాజ శ్రేయస్సు అనే లక్ష్యం నుంచి విడివడిపోవడమే పెద్ద ప్రమాదం. ఆయుధ పోటీ ఇందుకు ఉదాహరణ. విజ్ఞానశాస్త్రమే ఈ పోటీకి మూలం. ఇది క్రమంగా స్మార్ట్ బాంబులు, ఇంటెలిజెంట్ బాంబులు తయారుచేసే స్థితికి దిగజారింది. కొత్తకొత్త ఆయుధాల తయారీ ఒక పోటీగా మారింది.

## కె.కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతనంగా నియమితులైన పలు కార్పొరేషన్ డైరెక్టర్లు



సీతమ్మధార : నూతనంగా నియమితులైన రాష్ట్ర రెడ్డి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర ఏం.ఎస్.ఏం.ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శీలం నదియా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తింపు ఇస్తుందని అలాగే ఈ పదవిలో చిత్తశుద్ధితో పనిచేసి ఇటు పార్టీకి అటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈకార్యక్రమంలో కె.పి.రత్నాకర్,శ్రీనివాసరెడ్డి,చిట్టిమోజు ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అవినీతి పై కౌన్సిల్ లో చర్చించాలి

- జనసేన పక్షనేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్

- మేయర్, కమిషనర్ లకు వినతి పత్రం అందజేత



విశాఖపట్నం : జీవీఎంసీ లో టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అవినీతికి చిరునామాగా మారాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ అన్నారు. సెప్టెంబర్ 18వ తేదీన జరిగే జీవీఎంసీ సమావేశంలో ఈ రెండు విభాగాల్లో పేరుకుపోయిన అవినీతి అక్రమాలు, తీసుకోవాల్సిన దిద్దుబాటు చర్యలు పై చర్చ ను ఎజెండా లో చేర్చాలి అని విజ్ఞప్తి చేస్తూ జీవీఎంసీ కమీషనర్,మేయర్ లకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ పలు సందర్భాల్లో అధికార పార్టీ సభ్యులే ఈ రెండు విభాగాలు పై తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే అని గుర్తు చేసారు. ఈ రెండు విభాగాల కారణంగా నగరపాలక సంస్థ చెడ్డపేరు రావడంతో పాటు వందల కోట్ల అవినీతి, అద్దె బకాయిలతో సకాలంలో పన్నులు చెల్లించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ లోని టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ విభాగాలు సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. టౌన్ ప్లానింగ్ ,రెవెన్యూ విభాగం లో మార్పులు, దిద్దుబాటు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఇప్పటికే ఈ విషయాలు పై ఇప్పటికే జీవీఎంసీ కమీషనర్ కు లేఖలు రాశాను అని తెలిపారు. ఆదాయం లేదన్న సాకుతో విశాఖ నగర ప్రజలపై ఇంటి పన్ను తో పాటు కొత్తగా చెత్త పై పన్ను విధించిన సమయంలో రావాల్సిన అద్దెలను సకాలంలో వసూలు చేయకపోవడం వల్ల సంస్థకు వందల కోట్ల నష్టం వాటిల్లుతుంది అని అన్నారు. కొత్తగా పన్నులు విధించి ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ కోట్ల రూపాయల అద్దె బకాయిలు వదిలేస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవరిస్తుంటే మరో పక్కకోట్ల రూపాయల టౌన్ ప్లానింగ్ ఆదాయం లంచాల రూపంలో పక్కదారి పడుతుంది అని అన్నారు.

## కవి సమయం

### 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్  
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ  
ప్రపంచం అంతా ప్రేమమయం  
సముద్రం నుండి అలలు  
చంద్రుని నుండి వెన్నెల  
సూర్యుని నుండి కిరణాలు  
దైవం నుండి ప్రేమ దివ్యలీల  
కర్కశ హృదయాన్ని మార్చే శక్తి  
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం  
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం  
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం  
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి  
ప్రతి ఫలాన్ని ఆశించనిది  
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన  
సి.ప్రతాప్

## బోని శివరామకృష్ణ కి సన్మానం



మద్దిలపాలెం : విశాఖ ఎస్సీసెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ కి వైజాగ్ సెంట్రల్ ఆఫీస్ ఫోల్క్ అండ్ క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ నియమితులైన సందర్భంగా వైఎస్ఆర్సీపీ విశాఖ సిటీ యూత్ జనరల్ సెక్రెటరీ చొక్కర శేఖర్ రావు చేతుల మీదగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. దీనికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు 12వ వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి,మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు,రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి,సీనియర్ నాయకుడు మల్యాల వెంకటరమణ,మోహన్,చొక్కాకుల అర్జున్,స్టేట్ యూత్ సెక్రెటరీ గొడి నాని,ఎస్సీ సెల్ సెల్ 11 వార్డు అధ్యక్షులు సత్యనారాయణ,విశాఖ సోషల్ మీడియా ఈస్ట్ ఇంచార్జ్ బోండా ఉమ మహేష్,రంగోలి శ్రీనివాస్, రామారావు,కృష్ణ,ప్రభాకర్ నాయుడు, మువ్వల రవివర్మ తదితరులు పాల్గొన్నారు.


## *46వ వార్డు లో మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న జీవిఎంసి డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్*



తాటిచెట్లపాలెం: 46 వార్డు సచివాలయం కోవిడ్ వ్యాక్సిన్ చేస్తున్నా సేంటర్లును సందర్శించిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ 46 వార్డు లో అతిధి సచివాలయం,సాంతినగర్, కస్తురినగర్ సచివాలయంలో కరోనా మహమ్మారి ని తరిమికొట్టండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు కోసం కరోనా మహమ్మారి దీని బారిన పడకుండా తీసుకోవడానికి ముందు జాగ్రత్తలు పడుతు ఈరోజు ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులకు కోవిడ్ వ్యాక్సిన్ వేస్తున్న మరియు 45 ఏళ్ళ పైబడినవారికి ఈ సందర్భంగా ఆ వ్యాక్సిన్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ వచ్చి అక్కడ వూన్నా సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు సతీష్ గారు మాట్లా డుతూ సచివాలయం సిబ్బంది కి ,ఏ.ఎన్ .ఎమ్ ఎంలను.ఆశావర్కర్లు కి సుచించారు ప్రతి ఒక్కరూ ఈ యొక్క వ్యాక్సిన్ వినియోగించుకోవాలని కోరారు సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా మనందరం కష్టపడి వర్కచేయ్యాలి సూచించారు అలాగే నేను ఎప్పుడూ కూడా అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సేవ కోసం చేస్తాను ఈ కార్యక్రమంలో వార్డు సీవో వరలక్ష్మి ,సచివాలయంలు ఏడ్మిన్లు ,సెక్రటిర్లు ,ఆశవర్కర్లు ,ఏన్ ఎమ్ లు ,స్థానికలు తదితరులు పాల్గొన్నారు.

# చందన రూపుడు... సింహాచలేశుడు


సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చంద నంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవ తారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్థరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.



# 24 గంటల్లో పర్సనల్ లోన్ మంజూరు

## ఎస్‌బిఐ మేనేజర్ జేమ్స్ గ్లాడ్సన్



అనంతగిరి : మండలం లోని ఉద్యోగులకు 24 గంటల్లో పర్సనల్ లోన్ మంజూరు చేయడం జరుగుతుందని, కాశీపట్నం ఎస్‌బిఐ మేనేజర్ జేమ్స్ గ్లాడ్సన్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగులకు పర్సనల్ లోన్ తో పాటు కార్ లోన్, హెూమ్ లోన్ కూడా త్వరిత గతిన మంజూరు చేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. బ్యాంక్ సేవలు అందరూ సద్వి నియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆయన తో పాటు ఫీల్డ్ ఆఫీసర్ వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఉప తెగపై తలెత్తిన సమస్యపై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన

# పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు : విశాఖపట్నంలో ప్రభుత్వ పథకాలు పొందుటకు దరఖాస్తు చేసుకునే ప్రభుత్వవెబ్ సైటులో (నవశకం, చేయూత, చైల్డ్ ఇన్ఫో మొదలగు) వాల్మీకి ఉపతెగ కనిపించకపోవ డంతో తలెత్తిన సమస్యపై గౌరవ కలెక్టర్ విశాఖ పట్నం మల్లికార్జున యాదవ్‌కి సమస్యను లిఖిత పూర్వకంగా తెలియజేసి, తక్షణమే పరిష్కరించ వలసిందిగా కోరిన గౌరవ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి. ఈ కార్యక్రమంలో అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు తమర్భ నర్సింగరావు, గిరిజన ఐక్య వేదిక సభ్యులు ఒంద్రు రామ్మూర్తి, కొక్కుల రామారావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతర ప్రగతితో

# నాక్‌లో మెరుగైన స్థానం సాధ్యం

**-ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులకు దిశానిర్దేశం చేసిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి**



ఆచార్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్సిటీ : నిరంతర ప్రగతితో నాక్‌లో మెరుగైన స్థానం సాధించడం వీలవు తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా వచ్చే సంవత్సరంలో నాక్‌కు దరఖాస్తు చేయడానికి అనుసరించాల్సిన వ్యూహం, సమాచారం అప్‌లోడ్ చేసే విధానాలపై చర్చించారు. సమిష్టిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు పరిణతి చూపినపుడే నాక్‌లో సత్ఫలితాలను పొందడం సాధ్యపడుతుందన్నారు. విద్యార్థులలో విలు వలను అందించే విధంగా బోధన విధానం జరగాలన్నారు. ఈ సందర్భంగా నాక్‌లో మెరుగైన స్థానం సాధించడానికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, ఎయూ నాక్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఆచార్య కె.రాంజీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ము

## మా అకౌంటు లోనే ఉంచాలి : డ్వాక్రా మహిళలు



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వ ర్యంలో డ్వాక్రా మహిళలు కు మద్దతు గా అంబేద్గర్ విగ్రహం నుంచితహసీల్దార్ ఆఫీసువరకుదర్నా చేయడం జరిగింది డ్వాక్రా మహిళల అకౌంటు లోనే వారి పొదుపు సొమ్ము ఉంచాలని , తహశీల్దార్ వెంకట వరప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పై బుజ్జిబాబు, కార్యదర్శితడబరిక ఆనంద్, మాజీ చైర్మన్,అరుకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్.సుందరరావు మరియు సర్పంచులు మాజీ ఎమ్పీటీసీలు జోగులు కార్యకర్తలు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## నిధులిచ్చి అనంతగిరి పిఏసియస్ ను ఆదుకోండి

## పిఏసియస్ చైర్‌మెన్ రామలక్ష్మి



అనంతగిరి : డిసిసిబి చైర్మన్ పర్సన్ ను కలిసిన అనంతగిరి కోపరేటివ్ బ్యాంకు చైర్పర్సన్ రామలక్ష్మి పదేళ్లుగా బ్యాంకు కార్య కలాపాలు జరగ డంలేదని బ్యాంకు నిర్వ హణకు నిధులు మంజూరు చేయాలని అదే విధంగా భావన మరమ్మతు లకు నిధులు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఆకట్టుకున్న

# భక్తి సంగీత విభావరి

విశాఖపట్నం : జాతీయ రహదారి ఆంధ్ర జ్యోతి కార్యాలయం పక్కన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వినాయక ఆలయ సన్నిధానంలో ఆలయ అర్చకులు శ్రీ బాలానంద శివాచార్య స్వామి వారి సారథ్యంలో శైవాగమ సాంప్రదాయంలో శ్రీ లక్ష్మి వినాయక నవరాత్రి మహెూత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళ ధ్వని వేద మంత్ర పఠనంతో విశేష అర్చన లు నిర్వహించారు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఎన్ విజయకృష్ణ బృందం మధురంగా భక్తి గీతాలు ఆలపించారు సంగీత కార్యక్రమానికి ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ చేసిన వ్యాఖ్యనం ఆధ్యాత్మికతను పంచింది ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ శ్రీ గురుపాద సేవా సమితి ప్రతినిధులు పి వేణుగోపాల్ రాయుడు గారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో

# సిసి రోడ్డు నిర్మాణం



సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడిగైరంపేట సర్పంచ్ రమణ రూ.12వేలతో తన సొంత నిధులతో గ్రామంలో సిసి ర్యాంపు వేయించడం జరిగింది. తన సొంత నిధులతో గ్రామంలో నిర్మాణాలు చేపట్టి గ్రామస్థుల మన్ననలు పొందుతున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న

# కుటుంబాలకు సాయం



కొయ్యూరు : కష్టం ఎక్కడుంటే అక్కడ అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఉంటుందని సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ అన్నారు. కొయ్యూరు మండలం మల్లవరంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మూడు కుటుంబాలకు చిరు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి.నూకరాజు, పి.సన్యాసిరావు, పి.రామరాజు, పి.చిట్టియ్య, పి.దాశరధి, పి.లక్ష్మణ రావు, పి.మల్లయ్య, ఎన్.చెల్లయ్య, కె.సన్నీ, ఎస్.శివకుమార్, టి.చందు, కె.పొలయ్య, కె.ప్రభుకుమార్, పెద్దలు పి.గాంధీ (గోప వరం), కె.పెద్దబ్బాయి, పి.దారబాబు పాల్గొన్నారు.

## విశాఖ మన్యంలో

# దివాలా తీసిన విద్యావ్యవస్థ



పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ విద్యకు పెద్ద పీఠం వెస్తున్నప్పటికి కొంత మంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాటశాలలు తెరిచి నేటికీ సుమారు నెల రోజులు కావస్తున్నా విశాఖ మన్యంలో 186, జి పి స్కూల్స్ లో మూతబడి ఉన్నాయని ఆదివాసీ విద్యార్థి సంఘం చింతపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లంగి కృష్ణకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 122, జిటిడబ్ల్యూఏ స్కూల్స్ లో పాటశాల సహాయకులు కొరతతో విద్యార్థులకు సరైన భోధన అందడం లేదని దీనికి ప్రధాన కారణం విశాఖ మన్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సుమారు గత పదిహేను సంవత్స రాలుగా గా సుమారుగా 520, మంది కాంట్రాక్ట్ రెసిడెన్సిల్ టీచర్స్ ద్వారా 10 రోజుల విరామంతో కూడిన 12 నెలల జీతం ఇస్తూ పాటశాలలు నడిపిస్తు న్నారు అయితే ఈ కాంట్రాక్ట్ ఉపాధ్యా యులకు గత 4నెలలు నుంచి జీతాలు ఇవ్వక పోవడమే కాకుండా 2021-22 విద్యా సంవత్సరంలో రెన్యువల్ చేయకుండ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని త్వరగా కాంట్రాక్ట్ టీచర్లను రెన్యూవల్ చెయ్యాలని ఆదివాసీ విద్యార్థి సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నా న్నారు. త్వరలో ఈ సమస్య పరిష్కారం అవ్వక పోతే విద్యార్థులు మరియు వారి తల్లదండ్రులతో కలిసి దశల వారిగా ఉద్యమాలు చేస్తామని పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి గంటాతో

# నారా లోకేష్ ఫౌండేషన్ సభ్యులు భేటీ



భీమునిపట్నం : టీడీపీ సీనియర్ నాయ కులు, మాజీమంత్రి, ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి, ఫౌండేషన్ ద్వారా భీమిలి నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సేవా కార్యక్రమాలు అందించాలని అనుకుంటున్నామో వివరించారు. ఈ సందర్భంగా...

నారా లోకేష్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయాలనే తలంపు చాలా గొప్ప విషయమని, తప్పకుండా మీ ఫౌండేషన్ కి నావంతు సహకారం అందిస్తానని గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజా, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్, ఉపాధ్యక్షులు మణిరెడ్డి, కార్య దర్శి కోరాడ రాంబాబు, కార్యనిర్వాహక కార్య దర్శి సుందుర్, చిల్ల సూరి రెడ్డి,అరసవిల్లి అనిల్, అవనాపు రవి చరణ్ తదితరులు తెలిపారు.

# భారీ గిరినాగు కలకలం



దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువాని పాలెంలో భారీ గిరినాగు కలకలం రేపింది. రైతులు పొలం పనులు చేసుకుంటూ ఉండగా ఆ ప్రాంతంలో పాము సంచరించడం గుర్తించారు. స్థానికులు ఈ విషయాన్ని వన్యప్రాణుల సంరక్షణ సంస్థ ప్రతి నిధులకు సమాచారం అందించారు. వెంటనే వారు గ్రామానికి వచ్చి దానిని పట్టుకునేందుకు సుమారు రెండు గంటల పాటు శ్రమించారు. ఎట్టకేలకు 15 అడుగులు పొడవుఉన్న గిరినాగును పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

## రక్షణ రంగ ఉద్యోగులకు విద్యా సహకారం: రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్

ఏయూ : రక్షణ రంగాల ఉద్యోగులకు అవసరమైన విద్యా సహకారాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ సెండర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిప్లమో ఇన్ యోగా ఇనస్ట్రక్చర్ పిఆర్‌సి కోర్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్షణ రంగాల ఉద్యోగులు ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పదవీ విరమణ అనంతరం నూతన ఉపాధి మార్గాలను ఏర్పరచడానికి ఇటువంటి కోర్సులు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.

# రామ్ కీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి డిమాండ్



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ పెద్దచెరువులో ఫార్మా కంపెనీల వ్యర్థవిషరసాయనాలు కలిసి పెద్ద మొత్తంలో చేపలు మృత్యువాతపడటానికి కారణమైన రామ్ కీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం చేపలు చనిపోయిన పెద్దచెరువు ప్రాంతాన్ని ఆయన పరిశీలించి అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఫార్మా కంపెనీలు అవలంబిస్తున్న నిర్లక్ష్యదోరణి రైతులపాలిట శాపంగా మారాయని,వాతావరణ పరిస్థితుల్లో మార్పులను అనుకూలంగా చూసుకుని వర్షం పడుతున్న సందర్భాలను ఆసరాగా చేసుకుని వ్యర్థ రసాయనాలను స్థానికంగా ఉన్న చెరువుల్లోకి విడుదల చేయడం వలన మత్స్యసంపద నాశనం అవుతుందని,గతంలో ఇలాగే విషరసాయనాలు పెద్ద చెరువులో కలిసి చేపలు చనిపోవడం జరిగిందని, దీనితో పెద్దచెరువు ఆయ కట్టదారులు తొమ్మిదిరోజులు నిరశన దీక్ష చేపట్టారని,స్థానిక శాసనసభ్యులు, నాయకుల చొరవతో ఫార్మా యాజమాన్యాలను రప్పించి చెరువులో నీటిని శు ద్ధిచేసి,చెరువుల సుందరీకరణ భాధ్యతను తీసుకుంటామని హామీ ఇప్పించి రైతుల దీక్షను విరపింపచేసారని గుర్తు చేసారు.కాని ఫార్మా యాజమాన్యాలు రైతులకు ఇచ్చిన హామీని మరచి విషరసాయనాలు చెరువుల్లోకి విడిచిపెట్టడం వలన మరోసారి చేపలు చనిపోవడానికి కారణమయ్యారని మండిపడ్డారు.విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ బీవీ రాణీ అధికారులతో కలిసి పెద్దచెరువు ప్రాంతాన్ని పరిశీలించారు.గనిశెట్టి రైతుల తరపున జరిగిన విషయాన్ని తహశీల్దార్ కు వివరించారు. కాలుష్యనియంత్రణ మండలి నిభందనలను ప్రకారం వ్యర్థ జలాలను శుద్ధిచేసి పైప్ లైన్ల ద్వారా సముద్రంలోకి పంపించాల్సిందిపోయి,పీసీబి నిభందనలను మరిచి వ్యర్థ రసాయనాలను స్థానికంగా ఉన్న చెరువుల్లోకి విడిచిపెట్టి మత్స్యసంపద నాశన మవడానికి,భూగర్భజలాలు కలుషితమవడానికి కారణమవుతున్న రామ్ కీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గనిశెట్టి డిమాండ్ చేఈ కార్యక్రమంలో పెద్దచెరువు ఆయకట్టదారులు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

### ఆదివాసీ వాల్మీకి తెగకు జరుగుతున్న

# ఇబ్బందికర సమస్యను వెంటనే సరిచేయాలి

### - సమిరెడ్డి మాణిక్యం దండ కారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యులు



అనంతగిరి : ప్రభుత్వ వెబ్ పోర్టల్లో ఆదివాసీ వాల్మీకి తెగకు జరుగుతున్న ఇబ్బందికర సమస్యను తక్షణమే సరిచెయ్యాలి. వెబ్ పోర్టర్ లో తలెత్తిన సమస్యకు కారణమైన ఆదివాసీ వాల్మీకి ద్రోహు లను కఠినంగా శిక్షించాలి. వెబ్ పోర్టర్ లో తలెత్తిన సమస్యకు కారణమైన ఆదివాసీ వాల్మీకి ద్రోహులు ఆదివాసేతారులైతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని, దండ కారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటీ సభ్యులు మాణిక్యం సమ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సులువుగా చేరువయ్యే విదంగా తయారు చేసిన వివిధ వెబ్ ఫోర్టల్స్ నుండి ఇండియన్ గెజిట్ లో ఒక ఆదివాసీ తెగ అయిన వాల్మీకి తెగను తొలగించడం చట్ట విరుద్ధం - నేరం -రాజ్యాంగ విరుద్ధం. చైల్డ్ ఇన్ఫో పోర్టల్స్ నుండి వాల్మీకి తెగను తొలగించడం పట్ల వాల్మీకిల్లోనే కాకుండా అన్ని వర్గాల ఆదివాసీ తెగలు తీవ్రమైన ఆందోళన చెందుతుంటే నేటికీ సుమారు మూడు నెలలైన సంబంధిత అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని సమస్య పరిష్కారానికి చొరవ చుపక పోవడం శోచనియమని దండకారణ్య ఉద్యోగ సమితి విచారాన్ని వ్యక్తం చేసింది. ఇటీవల స్కూళ్లకు జ్వాయినింగ్ నిమిత్తం వెళ్లిన ఆదివాసీ వాల్మీకి విద్యార్థులను వెబ్ పోర్టల్లో తలెత్తిన సమస్య కారణంగా పాఠశాలలకు జ్వాయినింగ్ కాకుండానే అనేక మంది విద్యార్థులు వెను దిరిగారు. అంతేకాకుండా వివిధ పథకాలలో ప్రభుత్వ పరంగా తమకు అందవలసిన రాయతిలలో వాల్మీకి తెగ ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరగడం చాల దారరుణమని దండకారణ్య ఉద్యోగ సమితి విమర్చించింది. ఆదివాసీ వాల్మీకి తెగకు సంబవించిన ఈ జటిలమైన సమస్యల పట్ల ఆదివాసీ ప్రజాప్రతినిధులు మెతకవైఖరి అవలభించడం అత్యంత దారుణం.

ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తామని, ఆదివాసీ హక్కులు, చట్టాలు రక్షిస్తామని అందాలమెక్కిన ఆదివాసీ ప్రజా ప్రతినిధులు అందాకార ప్రతినిధులుగాలి మారిపోతే ఎలా అని దండకారణ్య ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులు ఎల్.బి.కామేశ్వరవు ప్రశ్నించారు.

గత మూడునెలలుగా ఈ సమస్యతో నలిగిపోతున్న ఆదివాసీ వాల్మీకి తెగల గోడు వినని అధికారయంత్రాంగ తీరును నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీమతి పుష్పశ్రీ వాణికి వివరస్తూ ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, ఈ సమస్యకు కారణమైన ద్రోహ్యులను రాజ్యాంగ దిక్కరణ కేసుపెట్టి కఠినంగా శిక్షించాలని వారు ఆదివాసేతారులైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని దండకారణ్య ఉద్యోగ సమితి డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా యుటీఫ్ జిల్లా సహాధ్యాక్షులు శెట్టి రాంబాబు, వంతల భాస్కరావు, దండకారణ్య ఉద్యోగ సమితి నాయకులు తడబారికి సుబ్బారావు, కోర్డినేటర్ నారాజీ మల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న భారత్ బంద్ ను జయప్రదం చేయండి



దేవరాపల్లి : వ్యవసాయానికి నష్టం కలిగించే నూతన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేటికరణ అపాలని గ్యాస్ పెట్రోల్ డిజిల్ విద్యుత్ చార్జీలు అధిక ధరల ఆరికట్టాలని ప్రదాన రహదార్లు రీపెరింగు పనులు చేప ట్టాలని కోరుతూ ఈనెల 27 బారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాద్యాక్షులు సిహెచ్.రాజు రైతు సంఘం నాయకులు జె.సన్నిబాబు పిలుపు నిచ్చారు సోమవారం స్థానిక వీలేకర్లుసమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా వ్యవసాయానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తు 600 మంది రైతులు ప్రాణాత్యాగం చేసిన బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా స్వాతంత్రరం ఉద్యమ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 వ లేబర్ కోడ్ గా మార్చారని చూస్తుందని వెంటనే వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కావున గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి వ్యవసాయ కూలీలకు వేతనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈ నెల 27 తారీకున జరిగే భారత్ బందులో ప్రజలు స్వేచ్ఛందంగా పల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో రైతు సంఘం నాయుకులు జె.సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా వలసపాకల గ్రామానికి చెందిన రామశేషు రూ.1,00,000/- విరాళమును దేవస్థానంకార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో చైత్ర బహుళ అష్టమి నాడు (లేటు) వెంకటేశ్వర రావు, సత్యవతి ల పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఈవో త్రినాధరావు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్ పాల్గొన్నారు.

### కోవిడ్ సెకండ్ వేవ్ లో చనిపోయిన

# టీడీపీ నాయకులని పరామర్శించిన

### భీమిలి నియోజకవర్గం ఇన్-చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు కోవిడ్ సెకండ్ వేవ్ లో చనిపోయిన సంగివలస కాలనీకి చెందిన సీనియర్ నాయకులు ,బసవ రాంబాబు ,బసవ దుర్గారావు కుటుంబ సభ్యులను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసు కొని వారికి ఏ కష్టం వచ్చినా అండగా నేను ఉంటానని భరోసా ఇచ్చి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు ,రెండోవ డివిజన్ అధ్యక్షులు బడి గంట నీలకంఠం, ఉపాధ్యక్షులు జగన్నాథ గణేష్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పిట్ట వెంకట్రావు, ఉప కార్యదర్శి జగ సన్యాసిరావు, కోళ్ల దుర్గారావు, మాజీ కౌన్సిలర్లు చురకల రమణ, అదపాక గురునాధరావు, చెట్ల రమణ ,పార్టీ నాయకులు పెంటపల్లి యోగేశ్వరరావు ,మారోజు సంజీవ్ కుమార్ ,గండి బోయిన పోలిరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిహెచ్‌డబ్ల్యూ లను ఆశా కార్యకర్తల గా మార్చి

# రూ.10 వేలు జీతం ఇవ్వాలంటూ ఐటీడీఏ ముట్టడి

### జోరు వానలో గొడుగు పట్టుకొని ధర్నా




పాడేరు : రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గ్రామాల్లో పని చేస్తున్నా కమ్యూనిటీ హెల్త్ వర్కర్ లను ఆశా కార్యకర్తలు మార్చాలని, ఆశా కార్యకర్తల కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ ఆయన ఆశా కార్యకర్తల కు 3 లక్ష రూపాయలు గ్రాడ్యుటి ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించా లని, మాస్కులు సానిటీజర్ యూని ఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, మారుమూల గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ గత ఐదు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నారు ఆశా కార్యకర్తల తో సమానంగా పని చేస్తున్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా ఆశా కార్యకర్తలకు పదివేల రూపా యలు ఇస్తున్నారు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు నాలుగు వేల రూపాయలు మాత్రమే జీతం ఇస్తున్నారు యూనిఫామ్ మెడికల్ కిట్లు ఇవ్వడం లేదు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా దీనిని అమలు చేయడం లేదు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ గర్భిణీ బాలింతలకు ఆస్పత్రి తనిఖీలకు డెలివరీ లకు సొంత ఖర్చులతో వెళ్తున్నారు ఇచ్చే నాలుగు వేలు జీతం ప్రయాణ ఖర్చులు కి అయిపోతున్నాయి. ఐటీడీఏ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా ఈ సమస్యను పరిష్కరించడం లేదు కావున కమ్యూనిటీ హెల్త్ వర్కర్ లను ఆశల గా మార్పు చేయాలని లేదా 10,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ మేనేజరు కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్సా .ఏపీ. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.మంగమ్మ, దాసమ్మ, కృష్ణకుమారి, సత్యవతి,కె.పద్మా, చిన్ని, కె.శేషమ్మ, విజయ కుమారి, సుబ్బలక్ష్మి, సింహాచలం,విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు,పాలి కి లక్కుఅద్వర్యం లో జరిగింది.

### గాయత్రిలో విజయవంతమైన

# అరుదైన వినికిడి శస్త్ర చికిత్స

- మేనరిక సంబంధాలు వద్దు
- 5 ఏళ్ల వయస్సు వరకు ఆరోగ్యశ్రీ వర్తింపు
- రాష్ట్రంలో ఈ శస్త్ర చికిత్స కు అనుమతులు పొందిన గాయత్రీ ఆసుపత్రి
- ఓఏఈ ద్వారా పుట్టిన పిల్లలకు ఉచితంగా పరీక్షలు

మధురవాడ : విశాఖలోని గాయత్రీ విద్యాపరిషత్ వైద్య కళాశాలలో అరుదైన వినికిడి శత్రచికిత్సను వైద్యులు విజయ వంతంగా పూర్తి చేశారు. మాటలు రాని 8 ఏళ్ల ఇద్దరు బాలికలకు అత్యంత శక్తివంతమైన, వినికిడి మిషన్‌కు కూడా సాధ్యం కాని మొండి చెముడును నయం చేసే కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ పూర్తి చేసారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజుల చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆపరేషన్ ఒక్కొక్కరికి 6.5 లక్షల రూపాయలు విడుదల చేసారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ ఎం.వి.అప్పారావు బృందం మాట్లాడుతూ మేనరిక సంబంధాలు వలన పిల్లల్లో అనేక లోపాలు వస్తున్నాయని అందువలన వాటికీ దూరంగా ఉండాలని కోరారు, శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరుకి చెందిన మహన్య, మనస్వి 8 ఏళ్ల కలవలుకు మొండి చెముడుకు గత నెల 18 మరియు 19 తేదీలలో సుమారు రెండున్నర గంటల వ్యవధిలో శత్రచికిత్సను విజయ వంతంగా డాక్టర్ల బృందం పూర్తి చేసిందన్నారు, వినికిడి దోషాలను ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా వారికీ సరైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని తెలిపారు, అత్యంత ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స గాయత్రీ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఏ మాత్రం వినికిడి దోషాలున్నా లేక మాట్లాడని పిల్లలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు గాయత్రి ఆస్పత్రిలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

గాయత్రీ విద్యా సంస్థల కార్యదర్శి ఆచార్య పి.సోమరాజు మాట్లాడుతూ త్వరలో ఆస్పత్రిలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెఫ్రాలజీ, న్యూరాలజీ, కార్డియాలజీ, అంకాలజీ విభాగాలు, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో...

ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ పి.రంగారావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ధర్మా రావు, ఆచార్య పి.వి.శర్మ, ఆచార్య పి.వెంకట రావులు, ఆచార్యులు ఎం.వి. అప్పా రావు, డాక్టర్ సూర్యప్రకాశరావు, డాక్టర్ డీఆర్ కే రాజు, డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ నిహారి కలు, గుంటూరుకి చెందిన ప్రముఖ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ ఆచార్య డాక్టర్ వై.సుబ్బా రాయుడు, డాక్టర్ కూర్మనాథ్, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ పద్మావతి తదితరులుడాక్టర్ కుమారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పొట్టకొడితే చూస్తే ఊరుకోం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు



పరవాడ : రైతులుపొట్టకూడితే సహించేదిలేదు అని టిడిపి రాష్ట్రకార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు.పరవాడ పెద్దచెరువులో చేపలు చనిపోయిన ప్రాంతాన్ని సోమవారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే మాదిరి విషరసాయనాలు చెరువులో కలవడం వలన పెట్టుబడి పెట్టిన చేపల పెంపకందార్లకు లక్షల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, అధికారపార్టీ నాయకులు ఫార్మా యాజమాన్యాలు ఇచ్చే పప్పు బెల్లాలకు ఆశపడి పెద్దచెరువు ఆయకట్ట రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో కూడా ఇదే మాదిరిగా రసాయనాలు కలిసి చేపలు చనిపోతే రైతులు నిరశన దీక్ష చేపట్టడం,స్థానిక అధికారపార్టీ నాయకులు ఎమ్మెల్యే సోదరుడు అజయ్ రాజ్ రప్పించి నిమ్మరసం ఇచ్చి రైతులదీక్ష విరమింపచేయడం,ఫార్మా యాజమాన్యాలతో నీటిని శుద్ధిచేసి,చెరువుల సుందరీ కరణ, నష్టపరిహారం అంటూ హామీలు ఇప్పించి రైతులను మోసం చేసారని,అసలు ఎంత నష్టపరిహారం వచ్చిందో కనీసం అఖిలపక్షం మీటింగు పెట్టి చెప్పాల్సిన భాధ్యత అధికారపార్టీ నాయకులకు లేదా అని ప్రశ్నించారు.పరవాడ మేజర్ పంచాయతీకే ఇలాంటి పరిస్థితి వస్తే మిగతా గ్రామాల పరిస్థితి ఏలా ఉంటుందో ఊహించుకోవాలని, చెరువులో చేపపిల్లలకే ఇలా జరిగితే మనుషుల ప్రాణాలకు ఏం గ్యారంటీ ఉంటుందని,కాబట్టి ఇప్పటికైనా అధికారపార్టీ నాయకులు కమీషన్ల కోసం ఫార్మాకంపెనీల వెంటపడటం మానుకోవాలని,గతంలో జరిగిన నష్టం కంటే అంతకు రెండింతలు నష్టపరిహారం వచ్చే విదంగా రైతులకు న్యాయం చేయాలని లేదంటే రైతుల తరపున పెద్దచెరువు దగ్గర టెంట్ వేసి పోరాటం చేస్తామని అధికారపార్టీ నాయకులను హెచ్చరిస్తూ,విషరసాయనాలను విడిచిపెట్టి మత్స్యసంపద చనిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగించిన ఫార్మా యాజమాన్యాలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,రామ్ కీ యాజమాన్యం,రెవిన్యూ డిపార్ట్ మెంట్ కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపి నాయకులు పైల రామచంద్రరావు,పైల చినఅక్కునాయుడు,పైల బుజ్జి,గొరుపూటి వెంకటరావు,గండి మహేష్ ,చోటు,పెద్దచెరువు ఆయకట్ట రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి లడ్డూను దక్కించుకున్న గాయత్రి

విశాఖ సిటీ : అక్కయ్యపాలెం లో మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో గణపతి మహాప్రసాదం లడ్డూను గాయత్రి అనే మహిళా భక్తురాలు వేలంపాటలో పదివేల రూపాయలకు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతి లడ్డూ పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు ఎంతో అదృష్టం కలుసొచ్చినట్లు బావిస్తున్నానన్నారు. ఈ లడ్డూ ప్రసాదాన్ని కాలనీలోని ప్రజలందరికీ పంచిపెడతానన్నారు. ఉత్సవ నిర్వాహకులు కాండ్రేగుల నాగరత్నం, జయలక్ష్మి లు మాట్లాడుతూ ప్రతి ఏటా తమ కాలనీ ప్రజల సహాకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాల్లో అక్కయ్య పాలెం కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'ది టచ్' కార్యక్రమమునకు హాజరైన నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి న్యూ హోప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఎన్.ఎం.సి.హెచ్ హై స్కూల్, సీతమ్మధార లో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేడు సమాజంలో నేర ప్రవృత్తి బాగా పెరిగిపోయిందని ముఖ్యంగా మహిళలపై, చిన్నారులపైనా దాడులు అధికమయ్యాయని అందుకు విద్యార్థులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యార్థుల ను చైతన్యవంతం చేయుట కొరకు మంచి స్పర్శ అనే విధానాన్ని న్యూ హోప్ ఫౌండేషన్ వారు తీసుకొచ్చారని మేయర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇటువంటి దాడులు జరగకుండా ''దిశ'' చట్టాన్ని తీసుకువచ్చారని, ఈ ''దిశ'' యాప్ ను ప్రతి మహిళలు తమ మొబైల్లలో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, పిల్లలను చెడుమార్గంలో వెళ్లనీయకుండా చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. విద్యార్థులలో సోదరి భావము ఏర్పరిచి, వారిలో మంచి ప్రవర్తన ఏర్పాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులలోను ఉందని తెలియజేశారు.

దీని ద్వారా విద్యార్థులను చైతన్య వంతులను చేయడమే కాకుండా విద్యతో పాటు మంచి చెడుల విచక్షణ, ధైర్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం వంటివి కృషి చేస్తున్న న్యూ హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు మల్లీశ్వరిని మేయర్ అభినందించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను ప్రతి జివిఎంసి పాఠశాలల లోనూ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని న్యూ హోప్ ఫౌండేషన్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇ.ఒ.శ్రీనివాస రావు, ప్రధాన ఉపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ఆందోళనలకు సిద్ధం కండి

## - సిపిఐ(ఎం) నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు పిలుపు



విశాఖపట్నం : నరేంద్రమోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు, ఇంటిపన్నులు, చెత్తపన్ను, మురుగునీటి ఛార్జీలను పెంచుతూ భారాలు మోపడానికి సిద్ధపడిరది. ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజలను చ్కెతన్యపరిచి పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖనగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంవిపి భద్రం పార్కులో ఉన్న సామాజిక భవనంలో సిపిఐ(ఎం) మద్దిలపాలెం జోన్ 7వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు హాజరైన గంగారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను, భూములు, గనులు, సముద్రాలు, జాతీయ రోడ్లు, గ్రామీణప్రాంత రోడ్లన్నీ విస్తృతంగా ప్రైవేటీవారికి నిర్వహణకోసం కట్టబెట్టే చర్యలకు పూనుకున్నారన్నారు. విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో ఇప్పటికే యూనిట్‌కు 1.20 రూ?లు చొప్పున పెంచాలని నిర్ణయించింది. ఈ విధానాలపైన స్థానికంగా రోడ్లు, మెట్లు, కాలువలు వంటి ప్రజలెదుర్కొంటున్న స్థానిక సమస్యలపై వార్డుస్థాయిలో పనిచేయాలని పార్టీ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుండి 27వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ క్యాంపెయిన్‌ను, 27న భారత్ బంద్‌ను విజయవంతం చేసే విధంగా క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. రాబోయే మూడేళ్ళ కాలంలో జోన్ పరిధిలో పార్టీ విస్తరణ దిశగా, పార్టీ బలపడే విధంగా శాఖలు పని ఉండాలని నిర్దేశించారు.

ఈ మహాసభకు ముందు పార్టీ సీనియర్ కామ్రేడ్ ఎస్.మాధవ స్వామి జెండావిష్కరణ చేసారు. అనంతరం జె.కోదండ, దండునాగేశ్వరరావు, ఎ.వి.పద్మావతిల అధ్యక్షతన మహాసభ జరిగింది. జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు మూడున్నరేళ్ళ కాలంలో చేపట్టి కార్యక్రమాలు, పార్టీ నిర్మాణంపై నివేదికను ప్రవేశపెట్టారు. జోన్ మహాసభ ప్రజలు, కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసింది. ఇంటిపన్నులు, విద్యుత్ ఛార్జీలను రద్దుచేయాలని తీర్మానించింది.

**నూతన కార్యదర్శి, కమిటీ ఎన్నిక :**

నూతన కార్యదర్శిగా తిరిగి వి.కృష్ణారావు ఎన్నికయ్యారు. జె.కోదండ, కె.కుమారి, ఎ.సింహాచలం, ఎం.మౌనిక, బి.బి.గణేష్, జి.ప్రియాంక, పి.వెంకటరావులను కమిటీ సభ్యులుగా ఎన్నుకుంది.

ముగింపుగా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ పాల్గొని ప్రసంగించారు.

# విమ్స్ కాంట్రాక్టు కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని సిఐటియు ధర్నా



విశాఖపట్నం : విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని ఏడు నెలలు పిఎఫ్ డబ్బులు అందజేయాలని డిమాండ్ చేస్తూ సి ఐ టి యు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టింది ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి వెంకట్రావు మాట్లాడుతూ విమ్స్ లో గత ఏప్రిల్లో కొత్తగా వచ్చిన కోస్టల్ వారియర్స్ కాంట్రాక్టర్ కార్మికులకు మూడు నెలల జీతాలు బకాయి పెట్టి ఏడు నెలల పిఎఫ్ సొమ్మును కార్మికుల జీతాల నుండి రికవరీ చేసి పీఎఫ్ ఖాతాకు జమ చేయకుండా ఎగ్గొట్టిందని తెలిపారు. కాంట్రాక్టర్ మారిపోయి నాలుగు నెలలు గడుస్తున్నా నేటికీ కార్మికులకు రావాల్సిన జీతాలు పిఎఫ్ చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. దీనిపై హాస్పటల్ అధికారులను కలిసినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కి రావలసిన బిల్లులను నిలుపుదల చేసి కట్టిన డిపాజిట్ నుండి కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి నరేంద్ర కుమార్, కార్మికులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్న చేసి, స్పందనలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# స్పందనకు 299 అర్జీలు

## - అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం : అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, ఆసరా జెసి శ్రీరాములు నాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ, పింఛన్లు, వ్యవసాయం, విద్యా శాఖ, రేషన్ కార్డులు, తదితర సమస్యలు పై 299 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా నే సమాజంలో గుర్తింపు ...



కంచరపాలెం: విద్యను అబ్యాసించడం ద్వారానే సమాజంలో గుర్తింపు లభించడంతో పాటుగా ఉన్నత శికారాలను అధిరోహించవచ్చని వైసీపీ విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కెకె .రాజు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 50 వ వార్డు కార్పొరేటర్ వావిల పల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మాధవధార జివిఎంసి ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కెకె .రాజు పాల్గొని మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాల మరియు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యా య ఉపాధ్యాయునిలను సత్కరించారు. ఈసందర్భంగా కెకె .రాజు మాట్లడుతూ ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలనే లక్షంతో ముఖ్యమంత్రి వై యస్ .జగన్ మోహన్ రెడ్డి నాడు -నేడు కార్యక్రమం ద్వార రాష్ట్రం మొత్తం నగరంతో పాటుగా పల్లెల్లో సైతం ప్రతి పాఠశాలను మోడ్రన్ పాఠశాలలుగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు . అలాగె విద్యను ప్రోత్సహించేలా విద్యార్థుల తల్లి దండ్రులకు చేయూతని చ్చేవిధంగా అమ్మవడి ,ద్య దీవెన అనే పథకం ద్వార ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందన్నారు.

అదే విదంగా ముక్యమంత్రి వై యస్ . జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి ఉపాధ్యాయునికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేసారు. ప్రస్తుత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని అన్నారు . అనంతరం 50 వ వార్డు కార్పొరెటర్ వావిల పల్లి ప్రసాద్ కెకె.రాజుకి సత్కరించి ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను అందజేసారు.

కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ , జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ ,కార్పొరేటర్లు బర్కత్ అలీ , ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు , కంటి పాము కామేశ్వరి , వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, భరణికాన రామరావు , వైసీపి నగర సహాయక కార్యదర్శి నజీమ్ అబ్బాస్ , మాజీ కార్పొరెటర్ బులుసు జగదీష్ పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .




# గణనాధుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## - వీకేపీసీపీఐఆర్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు





3,750 రూ॥ లకు వేలం పాటలో స్వామివారి లడ్డు కైవసం చేసుకున్న చిరంజీవి చొక్కాకుల ఆశిష్

సీతమ్మధార : విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు నివాసంలో వినాయక చవితి ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు.ఈ ప్రత్యేక పూజలలో చొక్కాకుల లక్ష్మీ వెంకట రావు, గోవింద జ్యోతి దంపతులు స్వామివారికి విశేష సేవలందించారు. గణనాథుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మూడవ రోజు అనుపు మహోత్సవం లో లడ్డూ వేలం పాట ద్వారా చిరంజీవి చొక్కాకుల ఆశిష్ 3,750 రూపాయలు కు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. స్వామివారి పూజల్లో విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ, విజయభాను బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల, చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ చొక్కాకుల రామకృష్ణ, ఆర్.బి.నాయుడు, మేడపురెడ్డి జగన్నాధం, చుక్క రాజేష్, దాసరి నాయుడు, గొంపా దేవుడుబాబు మరియు చొక్కాకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నాటి వాగ్దానాలు ఏమైనట్టో..

## విద్యుత్ చార్జీల పెంపు దారుణం.. : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి

విశాఖపట్నం : ట్రూఅప్ పేరుతో విద్యుత్ వినియోగదారులపై చార్జీల భారం మోపడం సమంజసం కాదని, ఇప్పటికే 2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల కాలానికి రూ.3669 కోట్ల రూపాయల భారం మోపారని ఇప్పుడు మళ్లీ ట్రూఅప్ పేరుతో 2019-20 కి రూ.2542 కోట్ల రూపాయలు వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి ఆరోపించారు. ట్రూ అప్ ముసుగులో విద్యుత్ వినియోగదారులపై చార్జీల భారాన్ని మోపడం నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం విశాఖ నగరం పందిమెట్ట ప్రాంతంలో గల విద్యుత్ సౌదా కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి విద్యుత్ చార్జీల పెరుగుదలను విమర్శించి మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని ప్రలోభాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాటి వాగ్దానాన్ని తుంగలో తొక్కి నేడు ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ప్రజా పక్షమని ప్రకటించి నేడు అదే ప్రజానీకానికి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే కరోనా వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజానీకం జీవితాలు దుర్భరం అయ్యాయని అట్టి వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం అన్యాయమని ఆవేదన వ్యక్త పరిచారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చమురు ధరలు విపరీతంగా పెంచిం దని ఫలితంగా అన్నీ రకాలు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని అన్నారు. ఇప్పటికైనా వైస్సార్ ప్రభుత్వం పునఃపరిశీలన చేసి విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, నాయకులు సుబ్బరాజు, శ్రీను, కాసులరెడ్డి, తిరుపతిరావు, నందన్న, కాసుబాబు,సీడీఆర్ రమణ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సీపీఐ నిరసనలు :

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో విశాఖ నగరపరిదిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.



॥ దేవి సురేశ్వరి భగవతి గంగే త్రిభువనతారిణి తరళ తరంగే ॥
॥ శంకరమౌళివిహారిణి విమలే మమ మతిరాస్తాం తవ పదకమలే ॥
చాతుర్మాస్య దీక్షా కాలంలో ఋషికేష్ వద్ద పవిత్ర గంగానదిలో పుణ్యస్నానమాచరిస్తున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు.

# 'డయల్ యువర్ మేయర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన మేయర్



విశాఖపట్నం : డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 40 ఫోన్ కాల్స్, స్పందనలో 53 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజనతో కలసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ఒకటవ జోనుకు 03, రెండవ జోనుకు 02, మూడవ జోనుకు 06, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 06, ఆరవ జోనుకు 12, ఏడవ జోనుకు 03, ఎనిమిదవ జోనుకు 04, మొత్తము 40 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 53 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 05, మూడవ జోనుకు 08, నాలుగవ జోనుకు 05, అయిదవ జోనుకు 06, ఆరవ జోనుకు 07, ఎనిమిదవ జోనుకు 06, మెయిన్ ఆఫీసు నకు 16, మొత్తము 53 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, డి.సి.(ఆర్) నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎ.డి.హెచ్. ఎం.దామోదర రావు, యు.సి.డి. (పి.డి.) వై. శ్రీనివాస రావు, ఎఫ్.ఎ. ఎ.ఒ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, రాజా రావు, శివ ప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆదినారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జల్‌శక్తి శాఖ అదనపు కార్యదర్శితో కృష్ణా, గోదావరి బోర్డుల ఛైర్మన్ల భేటీ

దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ అదనపు కార్యదర్శితో కృష్ణా, గోదావరి బోర్డుల ఛైర్మన్లు భేటీ అయ్యారు. రెండు బోర్డుల ఛైర్మన్లు చంద్రశేఖర్ అయ్యర్, ఎం.పి.సింగ్ భేటీకి హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో సాగునీటి నిర్వహణకు వచ్చే నెల 14 నుంచి గెజిట్ అమలు సాధ్యాసాధ్యాలపై చర్చిస్తున్నారు. గెజిట్‌లోని పలు అంశాలపై ఇరు రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో గెజిట్‌పై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ జలవివాదం పరిష్కారానికి రెండు బోర్డుల పరిధిలని నిర్ణయిస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ జులై 15న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 864 కోవిడ్ కేసులు.. 12 మరణాలు

### - బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 38,746 పరీక్షలు నిర్వహించగా.. 864 కొవిడ్ కేసులు నిర్ధారణయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,30,849 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 12 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 14,010కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 1,310 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 20,02,187 మంది కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14,652 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,73,63,641 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.

# నర్సింగ్ విద్యలో సమూలన మార్పులు

### జిమ్‌సర్ ప్రొ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు



సాగర్‌నగర్ : వైద్య విద్య తరహాలో దేశంలోని నర్సింగ్ విద్యలో సహితం సమూలన మార్పులు చోటు చేసుకోనున్నాయని ముఖ్యంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచే కాంపిటెన్సీ ఆధారిత నర్సింగ్ విద్యా విధానం రానున్న సంవత్సరాలలో అమలు చేయనునినారని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ( జిమ్ సర్ ) ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ నూతన విద్యార్థులకు సోమవారం నిర్వహించిన ప్రతిజ్ఞా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆరోగ్య సేవల రంగంలో కీలక పాత్ర పోషించే నర్సింగ్ వృత్తి చాలా సంవత్సరాల నుంచి నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ గల నర్సింగ్ నిపుణుల ప్రాధా న్యతను ప్రభుత్వాలు క్రమేపి గుర్తిస్తున్నాయని పేర్కొన్నారు. వైద్య విద్యలో మాదిరిగా నర్సింగ్ విద్యలో సంస్కరణలు అమలు కానున్నాయన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకలక్ష్మి మాట్లాడుతూ గీతంలో వివిధ రాష్ట్రాలకు, దేశాలకు చెందిన విద్యార్థులు నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గీతం విద్యార్థులకు పలు కార్పొరేట్ ఆస్పత్రులలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కొవ్వొత్తులతో నర్సింగ్ వృత్తిని బాధ్యతగా చేపడతామని ప్రతిజ్ఞ చేశారు.



జిమ్ సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ద్వారకా నాథ్, నర్సింగ్ ఇనిస్టిట్యూట్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తన నియోజకవర్గంలో పెళ్లవుతున్న ప్రతి వధూవరులకు బంగారు తాళిబొట్టు, నూతన వస్త్రాలను ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని వారికి అందజేస్తున్న టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

# సతీ సమేతంగా సింహాద్రి నాధున్ని దర్శించుకున్న అనువంశిక ధర్మకర్త చైర్‌పర్సన్ పూసపాటి అశోక్ గజపతిరాజు

### రాజ్యాంగ పదవిలో ఉన్న వారు కోర్టులతో పదే పదే చెప్పించి కోకూడదు



సింహాచలం : సింహగిరి పై కొలువై ఉన్న శ్రీ సింహాద్రి నాధున్ని సతీ సమేతంగా సోమవారం నాడు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు వైదికులు మేల తాళాల మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలకాగా అంతరాలయంలో గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం స్వామివారి ప్రసాదం అందజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ నన్ను జైలుకు పంపించడానికి ప్రభుత్వ ముద్దుబిడ్డలు చూశారు మహాత్మాగాంధీ జైలుకెళ్లాడు జగన్ మోహన్ రెడ్డి కూడా జైలుకు వెళ్ళాడు ఒకరు మంచి కోసం వెళ్తే ఒకరు చెడు కోసం వెళ్లారు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు అన్ని మతాలు సమానంగా చూడాలన్నారు పదే పదే కోర్టులతో చెప్పించు కోకూడదున్నారు రామతీర్థ లలో కెమెరాలు పెట్టలేదని చైర్మన్ పదవిని తొలగించారనిమూడు దేవాలయాలు నుండి నన్ను చైర్మన్ పదవి నుంచి తొలగించి ఇప్పుడు కొత్తగా జీవో కాపీలు నెట్ లో పెట్టడం మానేశారని వాహన మిత్ర పథకం మంచిదే కానీ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులు మళ్లించడం మంచిది కాదన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ వార్డు కార్పొరేటర్ పిశిని వరహా నరసింహం తదితరులు పాల్గొన్నారు





తిరుపతి లోని గోవిందరాజ స్వామి వారి ఆలయమునకు 1972లో ఆలయ విమాన గోపురం పునర్నిర్మాణం జరిగింది. 40 సంవత్సరాల తర్వాత మళ్ళీ ఇప్పుడు 100 కేజీ ల బంగారం, 4300కేజీ ల రాగి తో కలిపి తాపడం చేస్తారు. వెంటనే పనులు మొదలుపెట్టి రాబోయే జూన్ లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి. చిత్రంలో తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి,టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆహ్వానం మేరకు వారి స్వగ్రామం నగరి నియోజకవర్గం "ఐనం బాకం" లోని రాములవారి గుడి కుంభాభిషేకం లో పాల్గొన్న టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com